క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్ష


దీక్ష చేస్తున్న కృష్ణవేణి

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకుంటపల్లి గ్రామంలో ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు కృష్ణవేణి చేస్తున్న దీక్ష కొసాగుతోంది. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ.. జంట జంపయ్య అనే అతను తనకు అనేక మాయ మాటలు చెప్పి వివాహం చేసుకుంటానని నమ్మబలికి తనను వంచించాడని తెలిపింది. ప్రస్తుతం పెళ్లికి నిరాకరిస్తున్నాడని తనలాంటి పరిస్థితి ఇంక ఎవరికి రావొద్దని తెలిపింది. అతను పెళ్లి చేసుకోపోతే తనకు చావే శరణ్యమని రోధించింది. గ్రామ పెద్దలు, పోలీసులు, స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంది.

ఆదివాసీ రుణాలపై ప్రభుత్వ వైఖరి సరికాదు

కాళేశ్వరం: ఆదివాసీ, గిరిజన ట్రైకార్ ఎస్టీ కార్పొరేషన్ రుణాలపై ప్రభుత్వ వైఖరి సరికాదని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడే కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2020–21లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటికి రుణాలు మంజూరు చేయలేదని తెలిపారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇకనైనా రుణాలు మంజూరు చేసి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మంగాయి సడవలి, దునే సమ్మయ్య, వెంకటేష్, స్వామి, రాజేందర్, సమ్మయ్య ఉన్నారు.

పరామర్శ



టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని కనిపర్తి, నాగుర్లపల్లి, దమ్మన్నపేట, రాంగయ్యపల్లి గ్రామాలకు చెందిన దొడ్డె సదయ్య, నడిపెల్లి తారమ్మ, నల్ల కౌసల్య, మోరె రామయ్య, ఐలి రాజయ్య, బండి శేఖరయ్య, బండి లింగయ్యలకు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల నాయకులు ఉన్నారు.

ఆర్థిక సాయం



టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన కొలుగూరి రవీందర్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంగి రవి పరామర్శించి రూ.2000 ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రాఘవరెడ్డిపేట మాజీ సర్పంచ్ వంగ కుమారస్వామి, ఉప సర్పంచ్ ఒగ రాంబాబు ఉన్నారు.

బియ్యం అందజేత

మండలంలోని పెద్దంపల్లికి చెందిన కమ్మగోని శ్రీకాంత్ ఇటీవల ప్రమాదవశాత్తు బావిలోపడి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కొయ్యడ చంద్రశేఖర్ 25 కిలోల బియ్యాన్ని అందజేశారు.

మెగా రక్తదాన శిబిరం



టేకుమట్ల(రేగొండ): జనసేనా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రేగొండ మండల కేంద్రంలో జనసేనా జిల్లా నాయకుడు ఆకుల శ్రీకాంత్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. జనసేన సైనికులు 30యూనిట్ల రక్తాన్ని దానం చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జ్ బత్తిని శ్రీకాంత్, జనసేనా నాయకులు మాదాసు దేవేందర్, కుమార్, గడ్డం నరేష్, రఘు, బొడిగె నరేష్, సాయి, శ్రీనివాస్‌రావు, హమీద్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వెంకటాపురం(కె): అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సబ్కా నాగరాజు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్ వాడీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ నాయకులు సవలం పుల్లారావు ఉన్నారు.

చిట్యాల: చల్లగరిగలో..



చింతకుంటరామయ్యపల్లిలో..



తాడిచర్ల వెంకటేశ్వర ఆలయంలో..



కొలువుదీరిన గణపయ్య


మొగుళ్లపల్లి: గణపతికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కాటారం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇళ్లలో వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, వ్రతాలు చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని పలు ఆలయాలు, కాలనీలు, గ్రామాల్లో కుల సంఘాలు, యువత, స్వచ్ఛంద సంస్థలు, చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో గణనాథులు పలు రూపాల్లో కొలువుదీరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఘననాథుడి వద్ద జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ దంపతులు పూజలు చేశారు. భక్తుల భజనలు, పాటలతో కాలనీలు భక్తిపారవశ్యంగా మారిపోయాయి. వినాయక చవితిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ప్రకృతి ప్రేమికులు సింగిరెడ్డి మధూకర్‌రెడ్డి, సంతోషం శ్రీనివాస్‌రెడ్డి, కొట్టె సతీశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్‌తో పాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయంలో వినాయక చవితిని పురస్కరించుకొని విఘేశ్వర విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. మొదటి, రెండవ రోజు ప్రత్యేకంగా పూజలు చేసి భక్తి భజనలు చేశారు. ఈకార్యక్రమంలో ఈఓ మహేష్, సర్పంచ్ వసంత, ఎంపీటీసీ మమత, ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, బండి రాజయ్య, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వసంతమోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో గణనాథుడి విగ్రహం ఏర్పాటు చేయగా, వివిధ వార్డుల్లో గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.

మల్హర్: మండలంల వ్యాప్తంగా సోమవారం వినాయక చవితి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. తాడిచర్ల గ్రామంతో పాటు ఆయా గ్రామల్లో మండపాలను ఏర్పాటు చేసి గణపతి ప్రతిమాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. భక్తులయ స్వామి వారిని రకరకాల పూలతో అలకరించి ఉండ్రాలు, స్వీట్లు, పలు రకాల వంటలు తయారు చేసి నైవేద్యంగా సమర్పించారు.

మొగుళ్లపల్లి/చిట్యాల: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో వాడ వాడలా వివిధ రూపాల్లో ఉన్న బొజ్జ గణపయ్యలు కొలువుదీరాడు. మండపాలకు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు.


మల్హర్: మల్లారంలో పూజలు చేస్తున్న భక్తులు


కాటారం: మట్టి విగ్రహాల పంపిణీ..


భూపాలపల్లి అర్బన్: గణపయ్య విగ్రహాన్ని తీసుకెళ్తున్న భక్తులు

అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు


నిరసన తెలుపుతున్న రవి పటేల్

మల్హర్: మండలంలోని తాడిచర్ల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు తెలంగాణ నిర్మాణ పార్టీ తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మంగళవారం పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజబాబు, చంద్రన్న, విష్ణు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి


దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్‌నాయకులు

భూపాలపల్లి రూరల్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలనిడిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు మంగళవారం ఎనమిదవ రోజుకు చేరుకున్నాయి. అంబేడ్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ హాజరై మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు మారపక లక్ష్మయ్య, గాజుల భిక్షపతి, మేకల రమేష్, దోర్నాల రాజేందర్, అంతడుపుల సురేష్, ప్రవీణ్, రాజయ్య, రాజేందర్ పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన అవసరం


స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి

పలిమెల: పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ ప్రకాశ్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ, మానవహారం నిర్వహించి, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్పలత, ఏపీఓ సునీత, అంగన్‌వాడీ టీచర్స్, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కార్యదర్శులు

టేకుమట్ల: మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించే రాజేందర్‌రెడ్డి ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మండల పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం రాజేందర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తూ, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో కొంత మంది ప్రజాసంఘాల నాయకులమంటూ పంచాయతీ కార్యదర్శులను నానా రకాలుగా మరింత మానసిక ఒత్తిళ్లకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే ప్రజాసంఘాల నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ, మానసికంగా వేధిండంతో సున్నిత మనసుకుడైన రాజేందర్‌రెడ్డి ఎవరికీ చెప్పుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాసంఘాలతో వేధింపులకు ముగింపు చర్యలు తీసుకోకపోతే మరెంతో మంది అమాయకులు బలైపోతారని, అధికారులు స్పందించి రాజేందర్‌రెడ్డి మృతుకి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సురేష్, ప్రవీణ్, భిక్షపతి, వేణుగోపాల్, స్వామి, శ్రీకాంత్, నరేష్, శివ, సువర్ణ, మౌనిక, కృష్ణవేణి, కోమల, తేజశ్విని, నాగలత, అనిల్, శిల్ప ఉన్నారు.

పీఏసీఎస్ పాలకవర్గ సమావేశం


సమావేశంలో పాల్గొన్న చైర్మన్, సభ్యులు

కాటారం: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో చైర్మన్ చల్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. సంఘం అభివృద్ధి, రుణమాఫీ అయిన రైతులకు తిరిగి నూతన రుణాల అందజేత, నిధులు, ఖర్చు, చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించారు. రైతులకు పూర్తి స్థాయిలో సేవలందించాలని, రుణాల రికవరీ, రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో సీఈఓ ఎడ్ల సతీశ్, వైస్ చైర్మన్ దబ్బెట స్వామి, పాలకవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, సత్యం, రాజయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి

భూపాలపల్లి అర్బన్: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అక్టోబర్ 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని శ్రామికభవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశానికి లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో అతిపెద్ద మహిళా సంఘంగా ఉంటూ మహిళల సమాన హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు దాటినా మహిళలపై హింస, అత్యాచారాలు, లైంగిక దాడులు పెరుగుతున్నాయని, సాధించుకున్న హక్కులపై దాడి జరుగుతుందన్నారు. నాయకురాళ్లు నలిగంటి రత్నమాల సంగం ప్రీతి, సొప్పదండి స్వర్ణలత, శ్రీలత, రజిత పాల్గొన్నారు.

ఆదివాసీల ఉపాధిపై ప్రత్యేక దృష్టి


మాట్లాడుతున్న కొమరం ప్రభాకర్

మంగపేట: ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజనులు, నిరుద్యోగ యువతి యువకుల ఉపాధి కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఏటూరునాగారం ఐటీడీఏ పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్ అన్నారు. మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెంలో పీసా గ్రామ సభ మొబలైజర్ తాటి విజయ బాబు ఆధ్వర్యంలో పీసా గ్రామసభను మంగళవారం నిర్వహించారు. గ్రామ సభకు హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికోసం ప్రభుత్వం నీటి విప్లవం కార్యక్రమాన్ని చేపట్టి ఆయా గ్రామాలు, గూడల్లోని చెరువులలో చెపల పెంపకం కోసం ఉచితంగా చెప పిల్లల పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , పంచాయతీ కార్యదర్శి స్వామి తదితరులు ఉన్నారు.

గుడుంబా స్వాధీనం


చెక్కర పానకాన్ని పారబోస్తున్న అధికారులు

చిట్యాల: మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామంలో గుడుంబాను తయారు చేస్తున్న కేంద్రాలపై దాడులు నిర్వహించి గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై మాన్‌సింగ్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బావుసింగ్‌పల్లిలో దాడులు నిర్వహించి 17 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఐదు వందల లీటర్ల చెక్కర పానకాన్ని పారబోసినట్లు తెలిపారు. ఈ మేరకు సుమన్, రవి, సమ్మునాయక్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ దాడులలో ఎక్సైజ్ శాఖ, డీటీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు


చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేస్తున్న డీఎస్పీ


గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరేష్

మహాముత్తారం: మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్పీ రాంమ్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని సింగారం గ్రామ పంచాయతీలోని దండెపల్లి గొత్తికోయలగూడాన్ని డీఎస్పీ సందర్శించారు. గొత్తికోయలతో మాట్లాడారు. గూడెంలోకి అపరిచిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గూడెంలో ఎంత మంది నివాసం ఉంటున్నారని అడిగి తెలుసుకున్నారు. బడిఈడు పిల్లలను బడికి పంపించాలని సూచించారు. గూడెంలో ఏమైనా సమస్యలు ఉంటే స్థానిక ప్రజాప్రతినిధులకు, పోలీసులకు సమాచారం తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలే తప్ప అజ్ఞాత వ్యక్తులతో చేతులు కలపొద్దని సూచించారు. ఎవరైన అలాంటి వారికి సహకరించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు ఉంటాయని సూచించారు. అనంతరం చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సీఐ రంజిత్‌రావు, మహాముత్తారం ఎస్సై సుధాకర్‌రావు, సిఆర్‌పిఎఫ్ సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

మల్హర్: నేరాల కట్టడికి, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ అన్నారు. మండలంలోని కొయ్యూరు పీవీనగర్‌లో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈసందర్భంగా బృందాలుగా ఏర్పడి ఇంటింటా తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గంజాయి, గుడుంబా రవణా విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు, విద్యపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్, టీఎస్ఎస్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన కటుకు శ్రీకాంత్ కీలు సమస్యతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అనారోగ్య పరిస్థితులు తెలుపగా ఆయన సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1.50లక్షల ఎల్‌ఓసీని వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేసి పత్రాన్ని అందజేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల: మండలంలోని కాల్వపల్లి శివారు మానేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను జడలపేట శివారులో పట్టుకున్నట్లు ఎస్సై జె.రమేష్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జడలపేట గ్రామ శివారులో పోలీసులు తనిఖీలు చేస్తుండగా అందుకుతండా గ్రామానికి చెందిన బానోత్ జంపయ్య మానేరు వాగు నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్నాడు. అతని వద్ద ఏలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ తనిఖీలో పోలీసులు సురేందర్, సిద్ధార్థ, లాల్ సింగ్, తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

టేకుమట్ల(రేగొండ): పరకాల పట్టణంలోని ఎస్‌వీఆస్ డిగ్రీ కళాశాలలో 2004–2007 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం రేగొండ మండలంలోని కోటంచలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల అనుభవాలను ఒకరికొకరు పంచుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, రాజేందర్, మురళి, వినయ్, సంతోష్, కల్యాణి, రాజశేఖర్, కవిత, మహేందర్, సంధ్య, మహేశ్వరీ, ప్రవీన్, రమేష్, శ్రీను, కుమారస్వామి, జయ, సురేష్, సాంధాస్‌పాషా, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ సాహిత్య పుస్తకాల ప్రదర్శన


పుస్తక ప్రదర్శన శాలలో పాస్టర్లు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ స్టేడియంలోని మీని ఫంక్షన్‌హాల్‌లో క్రైస్తవ సాహిత్య పుస్తకాల ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు పాస్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్ తెలిపారు. చెన్నైకి చెందిన ఎల్ఎఫ్ (లెమన్స్ ఇవాంజిలికల్ ఫెల్లోషిప్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినపుస్తకాల ప్రదర్శనను పాస్టర్లతో కలిసి మనోహర్ ప్రారంభించి మాట్లాడారు. క్రైస్తవ సాహిత్యానికి సంబంధించిన అన్ని రకాల పుస్తకాలు ప్రదర్శన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయటం ఇదే మొదటి సారని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 24 వరకు పుస్తకాలు ప్రదర్శన కొనసాగుతుందని, జిల్లాలోని క్రైస్తవులు, ఇతరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ థామస్, రాజ్ కుమార్, జాన్ రమేష్, రాజేంద్రప్రసాద్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

కిచెన్ గార్డెన్ పరిశీలన


కిచెన్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

పలిమెల: కిచెన్ గార్డెన్ ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు కెమికల్ ఫ్రీ కూరగాయలు దొరుకుతాయని ఎంపీడీఓ ప్రకాశ్‌రెడ్డి, ఏపీఓ సునీత అన్నారు. మంగళవారం మండలంలోని ముకునూరులోని అంగన్‌వాడీ కేంద్రంలో పెంచుతున్న కిచెన్ గార్డెన్ వారు పరిశీలించి మాట్లాడారు. కిచెన్ గార్డెన్ ద్వారా పెంచే కెమికల్ ఫ్రీ కూరగాయలతో మెండుగా పోషకాలు లభిస్తాయని, ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసే విధంగా అంగన్‌వాడీ టీచర్ల చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, తదితరులు పాల్గొన్నారు.